క్లుప్తంగా

ఎస్పీకి ఆహ్వానం



వెల్దండ: ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌ను గురువారం మండల కేంద్రానికి చెందిన యెన్నమ్స్ ఆస్పత్రి చైర్మన్ హరికాంత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. యెన్నమ్స్ ఆస్పత్రిలో పోలీసులకు క్యాష్‌లెస్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ప్రారంభానికి రావాలని ఎస్పీని ఆహ్వానించారు. ఈ అవకాశాన్ని పోలీసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కల్వకుర్తి రూరల్: మండలంలోని జంగారెడ్డి పల్లిలో రూ.25 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శుక్రవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లురవి, కల్వకుర్తి, అచ్చంపేట ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, చిక్కుడు వంశీకృష్ణలు హాజరై ప్రారంభిస్తారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి విజయకుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ లింగారెడ్డిలో గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు

కొల్లాపూర్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 9 తేదీన చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటునట్లు గురువారం మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రావుకు కార్మికులు సమ్మె నోటీస్ అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి శివవర్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సలీం, రాజు, శేఖర్, వెంకటరమణ, రాము, రమేష్, చంద్రయ్య, చిట్టెమ్మ ఉన్నారు.

విద్యార్థులకు దాతల చేయూత

లింగాల: మండలంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు గురువారం దాతలు చేయూత అందించారు. మండలంలోని శాయిన్‌పేట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు కాల్వ సంజీవరెడ్డి జ్ఞాపకార్థం ఆయన మనుమలు కే.నరేందర్‌రెడ్డి సోదరులు నోట్ బుక్స్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మల్లి ప్రమీల, లింగయ్య జ్ఞాపకార్థం కుమారుడు మల్లి రాజ్‌కుమార్ విద్యార్థులకు, అంగన్‌వాడీ చిన్నారులకు నోట్ బుక్స్, పలకలు, పెన్నులను వితరణ చేయగా ఎస్ఐ వెంకటేశ్వర్‌గౌడు అందజేశారు. ఎంఈఓ బషీర్ అహ్మద్, ఆయా పాఠశాలల హెచ్‌ఎం గణేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రిటైర్డ్ సైనిక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కొల్లాపూర్: రిటైర్డ్ సైనిక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కొల్లాపూర్‌కు చెందిన రిటైర్డ్ సైనిక ఉద్యోగి బాలస్వామి కోరారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గతంలో రిటైర్డ్ సైనిక ఉద్యోగులకు పట్టణంలో ఇళ్లస్థలాలు కేటాయించి పట్టాలు ఇచ్చారని, కాని స్థలాలు చూపలేదన్నారు. రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ఇళ్ల స్థలాలు చూపించాలని కోరారు.

అందుబాటులో కంది విత్తనాలు

లింగాల: జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా రైతులకు ఉచితంగా కంది విత్తనాలను పంపిణీ చేయుటకు సిద్ధంగా ఉన్నట్లు మండల వ్యవసాయాధికారి అనిల్, ఏఈఓలు రవికుమార్, భరత్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎల్‌ఆర్‌జీ-52 రకం కంది విత్తనాలను వంద శాతం సబ్సిడీపై అందజేస్తునట్లు తెలిపారు. క్లస్టర్‌కు 6 మినీ కిట్ల బ్యాగ్‌లో(ఒక్కో బ్యాగ్‌లో 4 కిలోలు) పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. విత్తనాలు కావల్సిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లు తీసుకురావాలని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఎస్టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

బల్మూర్: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షుడిగా ఎల్లికంటి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా కేతావత్ పాండు, ఉపాధ్యక్షులుగా ఎం.పాండు, బాలవర్ధిరాజు మండల సంయుక్త కార్యదర్శిగా పర్వతాలు, మహిళ కార్యదర్శిగా వి.మణితో పాటు కార్యదర్శులు, సభ్యులను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.



అచ్చంపేటలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు



కోడేరు మండలంలోని నర్సాయిపల్లిలో..



లింగాలలో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, పోలీసులు

మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దు

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించారు.

➠ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ నసీం సుల్తానా మాట్లాడుతూ డ్రగ్స్ ఆరోగ్యానికి హానికరమన్నారు. మనిషి నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుందన్నారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, షార్ట్ ఫిలిం ఇతర విభాగాలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు దేవ సహాయం, అమరేందర్‌లు, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, ఎక్సైజ్ సూపరిండెంట్ గాయత్రి పాల్గొన్నారు.

➠ అచ్చంపేటలో పోలీస్‌స్టేషన్ నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండు ఆవరణలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దన్నారు. యువత గంజాయి, డ్రగ్స్, మద్యం, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్ఐ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

➠ కోడేరు మండలంలోని నర్సాయిపల్లిలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు, డ్రగ్స్‌పై ఎస్ఐ జగదీశ్వర్ అవగాహన కల్పించారు.

➠ డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరం ఐకమత్యంగా పోరాడుదామని అచ్చంపేట ఎస్‌డీపీఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. లింగాలలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ చౌరస్తాలో ఎస్‌డీపీఓ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని కోరారు. ఎస్ఐ వెంకటేశ్వర్‌గౌడ్, మండల విద్యాధికారి బషీర్ అహ్మద్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ నసీం సుల్తానా

➠ తిమ్మాజిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనసూయ, అధ్యాపకులు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➠ కల్వకుర్తిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో అంతర్జాతీయ మత్తు పదార్థాల నిషేధ దినోత్సవం పురస్కరించుకొని స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ జిల్లెల్ల వెంకటరెడ్డి మత్తు పదార్థాలతో కలిగే నష్టాలను పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ప్రిన్సిపల్ అంబయ్య, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్, శివకుమార్, హర్షిత్, లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

➠ ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట పాఠశాలలో నిర్వహించిన మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సులో ఎస్ఐ కృష్ణదేవ హాజరై ఉపాధ్యాయులతో కలిసి వాల్ పోస్టర్ విడుదల చేశారు. మాదకద్రవ్యాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానోపాధ్యాయురాలు హబీబున్నిసాబేగం, ఉపాధ్యాయులు శివకుమార్, సునీతా రాణి, పాండయ్య, జగన్, రవి, పోలీస్ సిబ్బంది హర్ష, క్రాంతి, హరీష్, ప్రశాంత్ పాల్గొన్నారు.



ఊర్కొండపేటలో..



కల్వకుర్తి మండలం గురుకుల బాలుర కళాశాలలో..

పోస్టర్లు విడుదల

కోడేరు: ఈ నెల 29న పాలమూరు అంబేడ్కర్ కళాభవనంలో నిర్వహించే పాటల పల్లకీ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం మండల కేంద్రంలో వీరపాగ శివకుమార్, శీలం శ్రీకాంత్ విడుదల చేశారు. కార్యక్రమంలో ఆదిసో మనాథ్, యాపచెట్టు లాలు, పరశురాములు, ఆది శరత్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

తెలకపల్లి: ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని ఏఓ నర్మద అన్నారు. గురువారం మండలంలోని దాసుపల్లి, గడ్డంపల్లి గ్రామాలను సందర్శించి రైతుల ఫార్మర్ రిజిస్ట్రేషన్ పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధి చేకూరేందుకు అవకాశం ఉంటుందన్నారు. రైతులు సహకరించాలని కోరారు.

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరణ

అచ్చంపేట: మున్సిపల్ కమిషనర్‌గా డి.మురళి గురువారం బాధ్యతలు చేపట్టారు. నాగర్‌కర్నూలు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్మూలన అధికారి (శానిటేషన్ ఇన్‌స్పెక్టర్)గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై అచ్చంపేటకు వచ్చారు. ఇక్కడ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న యాదయ్య తిరిగి కోస్గి మున్సిపల్ కార్యాలయంలో రిపోర్టు చేయనున్నారు. ఏఈ రాజానాయక్, మున్సిపల్ ఉద్యోగులు తిరపతయ్య, గౌస్, గణేష్ సిబ్బంది కమిషనర్‌కు పూల మొక్క అందజేసి సన్మానించారు.

డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఎన్నిక

నాగర్‌కర్నూల్ రూరల్: డీవైఎఫ్ఐ జిల్లా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేష్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా శివశంకర్ ఎన్నిక కాగా జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు, ఉపాధ్యక్షుడిగా శివవర్మ, రవి, శ్రీనివాసులు, బాలు నాయక్, సహాయ కార్యదర్శులుగా మహేష్, చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులుగా మహేష్ వెంకటేష్, రామకృష్ణ, నవీన్, రమేష్, కుర్మయ్య, మల్లికార్జున్ తదితరులు ఎన్నికయ్యారు.

దళితులపై దాడులను అరికట్టాలి

తాడూరు: దళితులపై దాడులను అరికట్టాలని సీపీఐ జిల్లా సభ్యుడు భరత్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని అకునెల్లికుదురులో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. దేశం, రాష్ట్రంలో రోజురోజుకు దళితులపై దాడులు అధికమయ్యాయన్నారు. ఒరిస్సా రాష్ట్రంలో హిందుత్వ, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు దళితులపై దాడులకు పాల్పడుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణయ్య, చంద్రయ్య, బాలయ్య పాల్గొన్నారు.



పురాతన ఆలయాలను అభివృద్ధి చేస్తాం

బల్మూర్: పురాతన ఆలయాలను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని గట్టుతుమ్మెన్‌లో కాకతీయుల కాలం నాటి రామలింగేశ్వ స్వామి దేవస్థానం ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నల్లమల ప్రాంతమైన అచ్చంపేట నియోజకవర్గంలో 15వ శతాబ్దం నాటి కాయతీయులు నిర్మించిన శివాలయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అన్ని హంగులతో అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం దేవస్థాన కమిటీ చైర్మన్ బాతుక మల్లయ్య, వైస్ చైర్మన్ శ్రీశైలంగౌడ్, ధర్మకర్తలు పద్మ, మహేష్, పులిజాల మల్లయ్య, విజయ్‌కుమార్‌లను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ చైర్మన్ గిరివర్ధన్‌గౌడ్, మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు రాంప్రసాద్‌గౌడ్, రఫీ, నిరంజన్‌గౌడ్, మోహన్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, ఎల్లికంటి శ్రీను, సంపంగి రమేష్, మశన్న, మధుగౌడ్, అశోక్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా ఉంటా

అచ్చంపేట: దివ్యాంగులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. పట్టణంలో వికలాంగుల భవనం నిర్మాణం కోసం మంజూరైన రూ.22 లక్షలు మంజూరయ్యాయన్నారు. దీనికి సంబంధించి ప్రొసీడింగ్‌ను పత్రాలను వికలాంగుల సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గౌరిశంకర్, గోపాల్‌రెడ్డి, మల్లేష్, రాజశేఖర్, అంగోతు శంకర్, పద్మ, మురళీధర్, రవీంధర్‌గౌడు, కృష్ణయ్య, హైదర్, విజయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ

పాఠశాల అదనపు గదులు ప్రారంభం

మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అదనపు గదులను ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సదుపాయాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా అంబేడ్కర్ ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో అచ్చంపేట డివిజన్ రేషన్ డీలర్లు సమీక్ష సమావేశం నిర్వహించారు. పేదలకు సన్నబియ్యం సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, కౌన్సిలర్ గౌరిశంకర్ ఖాదర్, రఫీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెంచులకు పథకాలపై అవగాహన



రంగాపూర్‌లో అవగాహన కల్పిస్తున్న హెచ్‌ఎం లింగస్వామి

అచ్చంపేట: గిరిజనుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం 'పీఎం జుగా' అమలు చేస్తోందని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.లింగస్వామి అన్నారు. గురువారం అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్(పీఎం జుగా)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనలందరూ ఆధార్, కుల, జనన, బ్యాంకు ఖాతా తదితర ధ్రువపత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రధానంగా పీఎం వావాస్ యోజన(పక్కా ఇళ్లు) గృహ విద్యుత్, జాతీయ స్వస్థ్ మిషన్, అటవీ హక్కుల చట్టం(ఎఫ్‌ఆర్‌సీ) గ్రామ సడక్ యోజన, సికిల్ సెల్ అనిమియా, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు, ప్రధాన మంత్రి మాత్యమల్టి సంపద యోజన, జన జీవన్ మిషన్, ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన, సమగ్ర శిక్షణ అభియాన్, దూర సంచార్ మొస్ నిధి, నైపుణ్య భారత్ మిషన్, స్వదేశీ దర్శన్ వంటి పథకాలు అమలు అవుతున్నాయని వీటిని సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్, గిరిజనులు పాల్గొన్నారు.

బల్మూర్‌లో ఆరోగ్య శిబిరం ఏర్పాటు

బల్మూర్: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో గురువారం స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సమగ్ర వ్యాధి నిర్ధారణ ఆరో గ్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో 130 మంది రోగులకు రక్తపోటు, మధుమేహం,రక్త పరీక్షలు, టీబీ, హెచ్ఐవీ, సిఫిలిస్, హెపటైటీస్ వంటి వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు చేశారు. వైద్యాధికారి కల్పన, క్లస్టర్ మేనేజరు రమేష్, సూపర్‌వైజర్ ఉమా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూర్బాగాంధీ పాఠశాలలో..

ఉప్పునుంతల: స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి స్వప్న సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా కేజీబీవీలోని వంటగది, డైనింగ్ హాల్‌ను పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఎంపీహెచ్ఓ మధునాయక్, సూపర్‌వైజర్ ప్రభావతి, సిబ్బంది దేవి, వీణ, శ్రీను, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



శిబిరంలో రోగులకు సూచనలిస్తున్న డా.కల్పన

కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం



మీర్యతండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



తాడూరు మండలం బలాన్‌పల్లిలో..

వెల్దండ: కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యమని మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో విడతల వారిగా ఇళ్లు మంజూరు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, మట్ట వెంకటయ్యగౌడు, బచ్చు రామకృష్ణ, రషీద్, తిరుపతిరెడ్డి, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, జంగయ్యయాదవ్, హమీద్, వెంకటయ్య ముదిరాజ్, మల్లయ్య ముదిరాజ్, భరత్‌గౌడు, సమీద్, కిష్టాల్ తదితరులు ఉన్నారు.

బిజినేపల్లి: మండలంలోని మీర్యతండా గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాన్యనాయక్ భూమి పూజ చేశారు. నాయకులు బాలరాజ్, పూల్యానాయక్, హన్మ్యనాయక్, లక్ష్మణ్‌నాయక్, దేవానాయక్, మన్నెం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సిర్సనగండ్లలో..

చారకొండ: మండలంలోని సిర్సనగండ్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి హౌసింగ్ ఏఈ సురేష్‌తో కలిసి ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ భూమి పూజ చేశారు. లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్ రెడ్డి, నాయకులు సురేందర్ రెడ్డి, సందీప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

తాడూరులో..

తాడూరు: మండలంలోని బలాన్‌పల్లిలో ఇళ్ల నిర్మాణాలకు గురువారం ఎంపీడీఓ ఆంజనేయులు భూమి పూజ నిర్వహించారు. గ్రామానికి 20 ఇళ్లు మంజూరు కాగా మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు 550 ఇళ్లు మంజూరు అయ్యాయన్నారు. జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు వినోద్, సిరాజ్, జానకిరాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మంజూరు పత్రాలు అందజేత

మన్ననూర్: అమ్రాబాద్ మండలం మాచారం, కొత్తపల్లి, వెంకటేశ్వర్లబావి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఇళ్ల నిర్మాణాలకు ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. నాయకులు హరినారాయణ, సంతోష్, రేణయ్య, లడ్డు యాదవ్, శివ, దస్తగిరి, రామ్‌లాల్, రాజ్‌గోపాల్, అయూబ్, అంజి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీకి చెందిన కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు గురువారం బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, భగత్ సింగ్, రామకృష్ణ, కృష్ణయ్య, సాయిలు, జంగయ్య గౌడ్, నరసింహ, భీమయ్య తదితరులు ఉన్నారు.

బిజినేపల్లిలో

బిజినేపల్లి : మండల కేంద్రానికి చెందిన బుడ్డ బాలయ్య, బైని మైసమ్మలు అనారోగ్యంతో మృతిచెందారు. అంత్యక్రియల కోసం రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు నెల్లికంటి మహేశ్వర్‌రెడ్డి గురువారం ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. మాజీ ఎంపీటీసీ బాలస్వామి, మంగి మురళి, కృపయ్య, దాజరాజు సాయి, లక్ష్మయ్య, కావలి అంజి, రాములు, తదితరులు ఉన్నారు.



కల్వకుర్తిలో ఆర్థిక సాయం చేస్తున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు

రెండోరోజు కొనసాగిన జర్నలిస్టుల దీక్షలు

కొల్లాపూర్: టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష పట్టణంలో గురువారం రెండోరోజు కొనసాగింది. దీక్షలకు కొల్లాపూర్ మాజీ ఎంపీపీ సుధారాణి, చిన్నంబావి మాజీ జెడ్పీటీసీ వెంకటరమణమ్మ, బీఆర్ఎస్ నాయకులు చిన్నారెడ్డి, బీఎస్పీ నాయకులు నాగన్న, దాసు, మునిస్వామి, కల్యాణ్, కేవీపీఎస్, బీఎస్పీ, భజరంగ్‌దళ్, ఆవోపా, వాసవీ క్లబ్, బీఆర్ఎస్వీ, తెలంగాణ దండోరా, రైతుసంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. దీక్షా శిబిరంలో జర్నలిస్టులు, నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. దీక్షలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాంచందర్, నియోజకవర్గ కన్వీనర్ జలకం మద్దిలేటి, నాయకులు కురుమయ్య, సీపీ నాయుడు, రమణ, రామకృష్ణ, వెంకట్రాములు, శివ, కేశవులు, గోవిందు, స్వాములు, తరుణ్, మల్లేష్, సురేందర్ తదితరులు ఉన్నారు.



దీక్ష శిబిరంలో జర్నలిస్టులు

వాహనాలు వేలం

తెలకపల్లి: మండల కేంద్రంలో ఎక్సైజ్ అధికారులు వివిధ కేసులో పట్టుబడిన 37వాహనాలకు గురువారం వేలం పాట నిర్వహించారు. మొత్తం 36 వాహనాలు అమ్ముడుపోగా రూ.3.77లక్షల ఆదాయం వచ్చిందని అధికారులు పేర్కొన్నారు.

ఘనంగా ఛత్రపతి సాహుమహరాజ్ జయంతి

కొల్లాపూర్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఛత్రపతి సాహు మహరాజ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, జిల్లా ఇన్‌చార్జ్ కల్యాణ్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. కోశాధికారి దాసు, బొల్లు కురుమయ్య, అంజి, ప్రశాంత్, విష్ణు, శంకర్, మునిస్వామి, తదితరులు ఉన్నారు.

వాటర్ క్యాన్ల వితరణ

తెలకపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పాపిశెట్టి అశోక్ రూ.10వేల విలువ చేసే వాటర్ క్యాన్లను పాఠశాలకు వితరణ చేశారు. సామాజిక వేత్త శ్యాంసుందర్ మాట్లాడుతూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, శ్యాం, శివప్రసాద్, లచ్చిరాం, చంద్రశేఖర్, మహేష్, రవిందర్, అనంద్, లక్ష్మిపతి, సత్యవాణి అరుణ, వేదావతి తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడికి వినతి

నాగర్‌కర్నూల్ రూరల్: పెండింగ్‌లో రెండు నెలల వేతనాలు కార్మికులకు వెంటనే చెల్లించాలని సీఐటీయూ నాయకులు జనరల్ ఆస్పత్రి డాక్టర్ రఘుకు వినతిపత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వివరించారు. జిల్లా సీఐటీయూ సహాయ కార్యదర్శి పాదిల రామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, కురుమయ్య, శివ, బాలకిష్టమ్మ, రాధ, జ్యోతి, బాలమణి, రంజాన్‌బీ, మీర్జా బేగం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ఆందోళన



అచ్చంపేట రూరల్: అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సైదులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అనంతరం కార్యాలయంలోని సిబ్బంది రఘునాథ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలన్నారు. పాఠశాలలో, సమీప దుకాణాల్లో అధిక ధరలకు నోట్‌బుక్స్ అమ్ముతున్నారని ఆరోపించారు. 25 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నవీన్, మహేష్, రంజిత్, రమేష్, వినోద్ పాల్గొన్నారు.

రాయితీ పథకాలను వినియోగించుకోవాలి

తెలకపల్లి: మండలంలోని పెద్దూరు క్లస్టర్ రైతు వేదికలో గురువారం ఉద్యానవన శాఖ అమలు చేస్తున్న రాయితీ పథకాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన జిల్లా అధికారి కేవీకే శాస్త్రవేత్త ఆదిశంకర్ బొప్పాయి, ఆయిల్‌పాం, బెండ, వంకాయ, వంటి ఉద్యానవన పంటలపై అవగాహన కల్పించారు. వెంకటేశం, ఉద్యానవన అధికారి శివ, భార్గవ్, జస్వంత్, జగన్, రైతులు రంగినేని అమరేందర్ రావు, మాధవరెడ్డి, తిరుపతయ్య గౌడ్, రాంరెడ్డి, పాల్గొన్నారు.

